సేంద్రియ సాగుపై రైతులకు అవగాహన

సంగోజీపేట్ గ్రామంలో రైతులకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

బాన్సువాడ రూరల్, జూన్ 24 : బాన్సువాడ మండలం సంగోజీపేట్ గ్రామంలో పద్మ పాని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రైతులకు సేంద్రియ వ్యవసాయంపై సోమవారం అవ గాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు ఆధునిక పద్ధతిలో సేంద్రియ వ్యవసాయం, తక్కువ నీటితో పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. రసా యనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయంపై రైతులు దృష్టి సారించా లని రైతులకు సూచించారు. సంస్థ ప్రతినిధులు సత్యనారాయణరెడ్డి, విక్రంరెడ్డి, భూపతి, గ్రామస్తులు బాలరాజు, నరేశ్, సాయిలు, శంకర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేత

నస్రుల్లాబాద్ మండలం సంగం గ్రామంలో విద్యార్థులకు యూనిఫామ్స్‌ను అందజేస్తున్న ఎంపీపీ విఠల్

నస్రుల్లాబాద్, జూన్ 24 : మండలంలోని సంగం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠ శాల విద్యార్థులకు యూనిఫామ్స్‌ను ఎంపీపీ విఠల్ సోమవారం పంపిణీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు కాశీరాం, శివదయాల్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

కామారెడ్డి రూరల్, జూన్ 24 : కామారెడ్డి మండలం గర్గుల్‌లో సోమవారం విద్యుత్ షాక్‌తో గేదె మృతి చెందింది. ఎర్త్ వైర్‌కు కరెంట్ షాక్ రావడంతో గేదె మృతి చెందింది ఇంతకు ముందు కూడా ఇక్కడ రెండు మేకలు, ఒక గేదె మృతి చెందిందని విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు తెలిపారు.

మహిళా సంఘాల్లో చేరని మహిళలను గుర్తించాలి

రాజంపేట్, జూన్ 24 : గ్రామాల్లో మహిళా సంఘాలో చేరకుండా మిగిలిపోయిన మహిళలను గుర్తించి కొత్త మహిళా సంఘాలను ఏర్పాటు చేసి వారిని చేర్పించాలని ఏపీఎం సాయిలు అన్నారు. రాజంపేట మండల మహిళా సమాఖ్యలో అధ్యక్షురాలు లక్ష్మి అధ్యక్షతన మహిళా సమాఖ్య సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. బ్యాంకు లింకేజీలో ప్రతి నెల లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. స్త్రీనిధి న్యూ ఎంటర్ ప్రైజ్, చేపల పెంపకం, డ్రోన్ స్సేయర్ గురించి సభ్యులకు వివరించారు. సమావే శంలో అన్ని గ్రామ సంఘాల ప్రతినిధులు, ఏపీఎం సాయిలు, సీసీలు శ్రీనివాస్, సాయిలు, భాగయ్య, రమేశ్, స్వామి, అకౌంటెంట్ ప్రశాంతి పాల్గొన్నారు.

ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

- కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్
- ప్రజావాణికి 105 ఫిర్యాదులు

కామారెడ్డి, జూన్ 24 : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ ఆయా శాఖల అధికారులకు సూచించారు. కామారెడ్డి సమీకృత కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీక రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిర్యా దులను సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని చెప్పారు. ప్రజావాణిలో భూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వచ్చే ఫిర్యాదులను రెవెన్యూ అధికారులు తక్షణమే పరిష్కరించాలన్నారు. రెవెన్యూ శాఖకు 68, ఉపాధి కల్పన శాఖకు రెండు, డీఆర్డీ వోకు ఆరు, మున్సిపల్‌కు రెండు, ఏడీ సర్వేకు రెండు, బీసీ వెల్ఫేర్‌కు రెండు, విద్యుత్ శాఖకు 10, అగ్రికల్చర్‌కు రెండు, ఎడ్యుకేషన్‌కు మూడు, ఫారెస్ట్ శాఖకు రెండు, సివిల్ సప్లైకు మూడు, డీఎం సివిల్ సప్లైకు ఒకటి, డీఎంహెచ్‌వోకు ఒకటి, డీపీవో ఒకటి చొప్పున వచ్చిన ఫిర్యాదులను స్వీకరించా మని తెలిపారు. ప్రజావాణి తోపాటు సీఎం కార్యాలయం నుంచి వచ్చిన ఫిర్యాదులకు అత్యం త ప్రాధాన్యతను ఇస్తున్నామని తెలిపారు. అంతకుముందు ఆర్డీవోలు, తహసీల్దార్లతో ప్రజావాణిపై కలెక్టర్ జూమ్ యాప్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. కార్యక్ర మంలో స్థానికి సంస్థల అద నపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీవో చందర్, డీపీవో శ్రీని వాసరావు, సీపీవో రాజారాం, జిల్లా అధికారులు రాజు, దయానంద్, వరదా రెడ్డి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి

భిక్కనూరు, జూన్ 24 : సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భిక్కనూరు తహ సీల్దార్ శివప్రసాద్ తెలిపారు. తహసీల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల ప్రజలు తమ సమస్యలను సంబంధిత అధికారుల సమక్షంలో వివరిం చారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థినులకు బ్లాక్‌బెల్ట్

విద్యార్థినులను అభినందిస్తున్న పాఠశాల సిబ్బంది

భిక్కనూరు, జూన్ 24 : మండలంలోని జంగంపల్లిలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి చదువు తున్న ఇద్దరు విద్యా ర్థినులు కరాటేలో బ్లాక్‌బెల్ట్ సాధించారు. దోమకొండకు చెందిన కామిండ్ల నవీన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన తెలంగాణ స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థినులు కావేరి, రూపశ్రీ బ్లాక్‌బెల్ట్ సాధించడంతో ఉపాధ్యాయులు అభినందిం చారు. ప్రధానోపాధ్యాయుడు రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయుడు గపూర్ శిక్షక్ మాట్లాడుతూ.. కరాటే ట్రైనర్ సంతోష్‌కుమార్ శిక్షణలో చిన్న వయ సులోనే బ్లాక్ బెల్ట్‌ను సాధించడం సంతోషంగా ఉందన్నారు.

వాహనాలు తనిఖీ

కామారెడ్డి, జూన్ 24 : జిల్లా కేంద్రంలో ఎస్సీ ఆదే శాల మేరకు కామారెడ్డి డీఎస్పీ నాగేశ్వర్‌రావు ఆధ్వ ర్యంలో నిజాంసాగర్ చౌరస్తా వద్ద సోమవారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. పట్టణంతోపాటు గ్రామాల నుంచి వచ్చే వాహనదారులు నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్నారని, వారిని పట్టుకొని కౌ న్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. వాహనాలకు నంబర్ ప్లేట్, ధ్రువపత్రాలు సరిగా లేని 68 వాహనాలను సీజ్ చేసినట్లు చెప్పారు. వాహనదారులు తప్పకుం డా నంబర్ ప్లేట్, ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచు కోవాలని, లేదంటే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి, రూరల్ సీఐ, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయానికి స్లాబ్ వేయించిన ఎమ్మెల్యే

మాచారెడ్డి, జూన్ 24 : పాల్వంచ మండల కేంద్రంలోని సీతారామ స్వామి ఆలయానికి కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి సోమవారం స్లాబ్ వేయించినట్లు బీజేపీ నాయకులు తెలిపారు. పనులను నాయకులు పర్యవేక్షించారు. కార్యక్రమంలో తోట బాల్‌రాజ్, బీజేపీ నాయకులు వడ్ల నర్సిం హాచారి, పోసు అనిల్, శ్రీను, భాస్కర్‌రెడ్డి, రాజేందర్, సత్యం, అశోక్, గాల్‌రెడ్డి, శివునిగౌడ్, మల్లేశ్, బాలఎల్లాగౌడ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

కామారెడ్డి, జూన్ 24 : నిరుద్యోగ సమస్యలపైన పోరాటం చేస్తున్న బీజేవైఎం నాయకులపై జరిగిన దాడిని నిరసిస్తూ సోమవారం కొత్త బస్టాండ్ ఎదుట ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నంది వేణు మాట్లాడుతూ.. గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో 1:100 క్వాలిఫై చేయాలని కోరారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ రాసిన అభ్యర్థులకు కేటగిరైజేషన్ ప్రకారం వీటిని కూడా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న గ్రూప్ 2, 3 ఉద్యోగ ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని వెంటనే నిర్వహించాలని, జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల టీజీపీఎస్సీ చైర్మన్ కార్యాలయంలో శాంతియు తంగా ధర్నా చేస్తున్న బీజేవైఎం నాయకులను ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసిందుకు సోమ వారం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు నరేశ్, లింగం, మనోజ్, భరత్, సాయి, రాజగో పాల్, నవీన్, శంకర్, కళ్యాణ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేవైఎం నాయకులు

జూనియర్ ఫారెస్టు ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక

నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న ప్రతినిధులు

కామారెడ్డి, జూన్ 24 : కామారెడ్డి జిల్లా అటవీ శాఖ కార్యా లయంలో సోమవారం జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో 19వ విడుత ఎన్నికలను రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ ఫారెస్టు ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షు రాలిగా సుల్తానా, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, జనరల్ సెక్రట రీగా రాజ్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సయ్యద్ బాబా, జాయింట్ సెక్రటరీగా భూపతి, ట్రెజరర్‌గా రామచందర్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు నాగేంద్ర బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

విద్యార్థిని విద్దేషను అభినందిస్తున్న నోడల్ అధికారి షేక్ సలాం

కామారెడ్డి, జూన్ 24 : ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల్లో వీఆర్‌కే, ఎస్ఆర్‌కే జూనియర్ కళాశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. సోమవారం ప్రకటించిన ఇంటర్ మొదటి సంవత్సరం సప్లిమెంటరీ ఫలితాల్లో వీఆర్‌కే కళాశా లలో ఎంపీసీ చదువుతున్న విద్దేష అనే విద్యార్థిని 467, ముదసీర్ 466 మార్కులు సాధించారు. బైపీసీలో పూర్వ జకు 436, సీఈసీలో నందినికి 472 మార్కులు వచ్చాయి. ఎస్ఆర్‌కే జూనియర్ కళాశాల విద్యార్థినులు ఇందువర్షకు 467, బైపీసీలో పూజకు 436 మార్కులు వచ్చాయి. వీరిని ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం అభినందించారు. కార్య క్రమంలో కళాశాల సీఈవో జైపాల్ రెడ్డి, డీన్ నవీన్ కుమార్, ప్రిన్సిపల్ దత్తాత్రి, శంకర్, సైదయ్య, గోవర్ధన్‌రెడ్డి, శివాజీరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

దుకాణాల్లో మున్సిపల్ సిబ్బంది తనిఖీలు

వ్యాపార సముదాయాల్లో తనిఖీలు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

ఎల్లారెడ్డి రూరల్, జూన్ 24: పట్టణంలోని పలు వ్యాపా రసముదాయాలను సోమవారం మున్సిపల్ సిబ్బంది తనిఖీ చేశారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ బ్యాగులు, వస్తువులను అమ్మవద్దని, వినియోగించవ ద్దని వ్యాపారులకు సూచించారు. 18 మైక్రాన్‌ల కన్నా తక్కువ నాణ్యత ఉన్న క్యారీబ్యాగులు, ప్లాస్టిక్ వస్తువుల క్రయ, విక్రయాలు చేయరాదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది దేవీదాస్, అంజయ్య, కాశీరాం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి ఎల్వోసీ అందజేత

రామారెడ్డి, జూన్ 24: సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన నదియా బేగం అనారో గ్యంతో బాధపడుతున్నది. దవాఖానలో చూపించగా శస్త్ర చికిత్స చేయాలని వైద్యులు సూచించారు. ఆపరేష న్‌కు ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో, విషయం తెలు సుకున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ స్పందిం చారు. బాధితురాలికి రూ.2.50 లక్షల ఎల్వోసీ కాపీని సోమవారం అందజేశారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Banswada Branch, Dist. Kamareddy** agreed to accord Loan to **Pidatala Prakash** S/o Pidatala Kondaiah, Age 50 Yrs, Occ:Business, R/o H.No.6-1-96/6, Sangameshwar Colony, Banswada (V&M), Kamareddy (Dist) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

All that the Open Plot No.49 comprised under Sy No.114/1, 114/3, 114/4, 115/3, 115/4, 115/5, 115/6 (T.L.P.No.131/2022/ H.C.No. 18525/1187/2022/H) admeasuring Eastern side 53'-0" Sq.fts, Western side 72'-3" fts, Northern side 47'-0" fts, Southern side 50'-0" fts total 3038.52 Sq.fts equal to 337.61 Sq.Yds or say 282.27 Sq.Mtrs situated at Ankole Camp of Baswaipally Village, Nasrullabad (M), Kamareddy (Dist) within the limits of Gram Panchayat Ankole Camp under the jurisdiction of Regn. Sub Dist Banswada and Dist.Regn. Nizamabad (Subject matter to the Regd.Sale Deed Doct No.161/2024 Dtd.18.01.2024 SRO Banswada) **Bounded as below: East:** 33.0 fts wide G.P.Road, **West:** Other land, **North:** Plot No.50, **South:** 66.0 fts wide Road.

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar,Nizamabad,Cell:98480 94409

అధికారులు సహకరిస్తేనే అభివృద్ధి సాధ్యం

నాగిరెడ్డిపేట ఎంపీపీ వినీత దుర్గారెడ్డి

నాగిరెడ్డిపేట, జూన్24 : అధికారులు సహకరిస్తేనే..మండల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ వినీత దుర్గారెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆమె అధ్యక్షతన చివరి సర్వసభ్య సమావేశం నిర్వహిం చారు.ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో సమస్యల పరి ష్కారం కోసం ప్రతి అధికారి కృషి చేయాలన్నారు. అనం తరం మండల వ్యవసాయ అధికారి విజయశేఖర్ మాట్లా డుతుండగా..ఎంపీటీసీ రాజ్‌దాస్ అడ్డుకొన్నారు. మండ లంలో వేసిన జొన్న పంట ను ఎందుకు కొనుగోలు చేయ లేదని ప్రశ్నించారు. పంట వివరాలను మాకు అందిస్తే.. తప్పకుండా వాటిని కొనుగోలు చేయిస్తామని అక్కడే ఉన్న ఏడీఏ వీరాస్వామి సమాధాన మిచ్చిరు. రెవెన్యూ శాఖ నుంచి డీటీ రాజేశ్వర్ మాట్లాడుతుండగా..ఎంపీటీసీ రాజ్ దాస్ అడ్డుకున్నారు. కల్యాణ లక్ష్మి చెక్కులపై సంతకాలు పెట్టిన గెజిటెడ్ అధికారులను రెవెన్యూ అధికారులు ఇబ్బందులు పెడు తుండడంతో..సంతకాలు చేయడం లేద న్నారు. కల్యాణ లక్ష్మి చెక్కులు మంజూ రైనా.. కాలంపరిమితి ముగిసేలోగా ఇవ్వక పోడంతోఅవి వెనక్కి వెళ్లిపోతున్నాయని ప్రశ్నించారు. దీనికి సమాధానం చెప్పాలని డీటీని ప్రశ్నించగా.. చెప్పు కాదు అని చెప్పా లని అంటూ అడగాలని ఆయన బదులి చ్చారు. విద్యుత్ శాఖపై లైన్ ఇన్‌స్పెక్టర్ నరేందర్ నివేదిక చదవగా.. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయొ ద్దన్నారు. అనంతరం ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యు లను ఘనంగా సన్మానించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వినీత దుర్గారెడ్డి

వేర్వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్య

నాగిరెడ్డిపేట, జూన్24: మండలంలోని మాస న్‌పల్లి గ్రామానికి చెందిన నాయికోటి రాములు (58) ఆర్థిక ఇబ్బందులు తాళలేక పురుగుల మందుతాగగా.. చికిత్స పొందు తూ సోమ వారం మృతి చెందాడు. గ్రామస్తులు, ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకా రం.. నాయికోటి రాములు గ్రామంలో కొన్నేండ్లుగా వాటర్‌మ న్‌గా పనిచేస్తూ చాలీచాలని వేతనంతో కుటుం బాన్ని పోషించుకుంటున్నాడు. రాములుకు ఇద్దరు కూతుళ్లు (ప్రియాంక, సంధ్య) ఉండగా.. వారి పెండ్లి కోసం అప్పులు చేశాడు. దీంతో ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ కావడంతో మానసి కంగా కుంగిపోయాడు. ఈ నెల 23న పురుగుల మందు తాగగా..గమనించిన కుటుంబీకులు వెంటనే ఎల్లారెడ్డి ప్రభుత్వ దవాఖానకు అక్కడి నుంచి కామారెడ్డి దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి సిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డి పేట దవాఖానకు తరలించగా..పరిస్థితి విషమించ డంతో స్వగ్రామానికి తరలిస్తుండగా మార్గమ ధ్యంలో మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి భార్య అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రైలుకింద పడి ఒకరు..

రామారెడ్డి, జూన్ 24 : మండల కేంద్రానికి చెందిన అమ్ముల మహేశ్ (27) రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే ఎస్సై సాయిరెడ్డి సోమవారం తెలిపారు. ఉప్పల్‌వాయి రైల్వేస్టేష న్‌లో ఆదివారం రాత్రి నాందేడ్ నుంచి సికింద్రా బాద్ వైపు వెళ్తున్న విశాఖ ఎక్స్‌ప్రెస్ కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా బలవన్మరణానికి పాల్ప డినట్లు ఎస్సై తెలిపారు.

లింగంపేట్‌లో పోలీసుల స్పెషల్ డ్రైవ్

లింగంపేట, జూన్ 24: ఎల్లారెడ్డి సీఐ రవీందర్ ఆధ్వర్యంలో డివిజన్ పరి ధిలోని ఆయా మండలాలకు చెందిన పోలీస్ అధికారులు సోమవారం రాత్రి ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించినట్లు ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు. ప్రత్యేక డ్రైవ్‌లో ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట, గాంధారి, సదాశివనగర్, తాడ్వాయి మండలాలకు చెందిన పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రామారెడ్డిలో వివాహిత అదృశ్యం

అశ్విని

రామారెడ్డి, జూన్24: మండల కేంద్రానికి చెందిన ఓ యువతి అదృశ్యమైనట్లు స్థానిక ఎస్సై విజయ్‌కొండ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ధర్పల్లి మండలం కొట్టాల్‌పల్లి గ్రామానికి చెందిన లచ్చనోల్ల మహేందర్, అతడి భార్య అశ్విని మూడేండ్లుగా రామారెడ్డిలో నివాసం ఉంటున్నారు. రోజుమాదిరిగా ఈ నెల 23న కూలీపని కోసం కామారెడ్డికి వెళ్లాడు. సాయంత్రం ఇంటికి వచ్చేసరికి భార్య కనిపించకపోవడంతో చుట్టుపక్కల, బంధువుల ఇండ్లలో వెతికాడు. ఆమె ఫోన్‌కు కాల్ చేయగా అది ఇంట్లోనే ఉంది. ఆచూకీ లభించకపోవడంతో సోమవారం ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

వసతి గృహాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

బిచ్కుంద, జూన్ 24: బిచ్కుంద, ఖండేబల్లూర్‌లోని ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహాల్లో 2024-25 ఏడాదికి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు వసతి గృహసంక్షేమ అధికారి చంద్ర కాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు నుంచి తొమ్మిదో తరగతి వరకు ఎటువంటి పరీక్ష లేకుండా బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు నేరుగా అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు వసతి గృహ సంక్షేమ అధికారి లేదా 8185028078 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

రేపు ఏబీవీపీ ఆధ్వర్యంలో స్కూళ్ల బంద్

ఎల్లారెడ్డి రూరల్, జూన్ 24: పట్టణంలో బుధవారం పాఠశాలల బంద్‌కు ఏబీవీపీ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. పాఠశాలలు ప్రారంభమై 15 రోజులైనా పుస్తకాలను పూర్తిగా పంపిణీ చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందన్నారు. రాష్ట్రంలో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించాలని కోరారు.

ప్రజాపాలన దరఖాస్తులకు ఆహ్వానం

ఎల్లారెడ్డి రూరల్, జూన్ 24: గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాల కోసం ప్రజాపాలన దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీఈఈ గణేశ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధి లోని వినియోగదారులు తమ డాటాను సరిదిద్దుకోవడానికి మండల పరిషత్ కార్యాలయం, మున్సిపల్ పరిధిలోని వినియో గదారులకు మున్సిపల్‌లో ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పా టుచేసినట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

క్షీరాభిషేకం

ఎల్లారెడ్డి రూరల్/మాచారెడ్డి/బిచ్కుంద/లింగంపేట, జూన్ 24: రైతు రుణమాఫీ అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై రైతులు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎల్లారెడ్డి, మాచారెడ్డి, బిచ్కుంద, లింగంపేట మండలాల్లో సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

యువకుడి రక్తదానం

రామారెడ్డి, జూన్24: అనారోగ్యంతో దవాఖా నలో చికిత్స పొందుతున్న ఓ మహిళకు మండ లంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన జోగు నవీన్ అనే యువకుడు సోమవారం రక్తదానం చేశాడు. భిక్కనూర్ మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన ఎల్లవ్వ అనారోగ్యంతో దవా ఖానలో చేరగా 'ఏ' నెగెటివ్ రక్తం అవసరం కాగా.. కుటుంబ సభ్యులు ఎంపీపీ దశరత్‌రెడ్డిని సంప్రదించారు. స్పందించిన ఆయన వెంటనే బీఆర్ఎస్ నాయకుడు మల్లేశ్‌కు సమాచారం ఇవ్వగా జోగు నవీన్ అనే యువకుడు ముందు కు వచ్చి రక్తదానం చేశాడు.

కోతుల బెడదను నివారించండి

ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్‌కు పట్టణవాసుల వినతి

మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పట్టణవాసులు

ఎల్లారెడ్డి రూరల్, జూన్ 24: ఎల్లారెడ్డి పట్ట ణంలో కోతుల బెడదను నివారించాలని కోరుతూ పలువురు సోమవారం మున్సిపల్ కమిషనర్ శ్రీహరిరాజుకు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. పాదచారులపై కోతులు దాడులు చేస్తున్నాయని, దీంతో చాలా మంది తీవ్ర గాయాల పాలవుతున్నారని తెలిపారు. ఉదయం వేళ స్కూల్ బస్సు కోసం ఎదురు చూసే విద్యార్థులు భయాందోళన చెందుతున్నా రని పేర్కొన్నారు. ఇండ్లలోకి దూరి బట్టలు, తినుబండారాలు, కూరగాయలు, పండ్లు తదితర వస్తువులను ఎత్తుకెళ్లుతున్నాయని వివరించారు. కోతుల నుంచి పట్టణవాసులకు రక్షణ కల్పించా లని వారు కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సాయిబాబు, లింగమయ్య, సంగయ్య తదితరులు న్నారు.

లింగంపేట, నాగిరెడ్డిపేటలో 'ప్రజావాణి'

ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న పోచారం గ్రామవాసి

లింగంపేట, జూన్ 23: మండల కేంద్రంలోని తహసీల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో నాలుగు ఫిర్యాదులు వచ్చి నట్లు తహసీల్దార్ నరేందర్ తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యల కోసం ప్రతి సోమ వారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు పేర్కొన్నారు. ధరణికి సంబంధించి మూడు ఫిర్యాదులు, సదరన్ ధ్రువీకరణ పత్రం కోసం ఒక ఫిర్యాదు వచ్చినట్లు తెలిపారు.కార్య క్రమంలో ఎంపీడీవో నరేశ్, వ్యవసాయ శాఖ అధికారి అనిల్, ఏపీఎం శ్రీనివాస్‌తో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేటలో మూడు ఫిర్యాదులు..

నాగిరెడ్డిపేట, జూన్24: నాగిరెడ్డిపేట తహసీ ల్‌లో నిర్వహించిన ప్రజావాణికి మూడు ఫిర్యా దులు వచ్చినట్లు తహసీల్దార్ లక్ష్మణ్ తెలిపారు. కార్యక్రమంలో ఏడీఏ వీరాస్వామి, ఏవో విజయ శేఖర్, ఎంఈవో వెంకటేశం, ఐసీడీఎస్ ఈశ్వరిబాయి, ఏపీఎం జగదీష్, ఏపీవో సాయిలు తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
న్యూ టౌన్ కామారెడ్డి శాఖ

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీ